

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 258 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 25 జనవరి 2026 | వెల : 4/-



## గవర్నర్ పదవిని అవమానించారు

- తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్
- సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజున ఆర్‌ఎన్ రవి ప్రసంగించకుండా గవర్నర్ పదవిని అవమానించారు.
- గతంలో ఏ గవర్నర్లు కూడా ఇలా ప్రవర్తించలేదు
- మాజీ సీఎంలు అన్నాదురై, కరుణానిధి, ఎం.జి.రామచంద్రన్, జయలలిత చూడని రాజకీయ సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్నా

## ఎన్నికల షెడ్యూల్ విడుదలకు
# రంగం సిద్ధం




- తెలంగాణ పురపాలక ఎన్నికలు.. ఈ నెల 27న షెడ్యూల్!
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్న ఎస్‌ఈసీ
- ఈ నెల 27న షెడ్యూల్ ప్రకటించే అవకాశం
- ఎన్నికల షెడ్యూల్ విడుదలైన 15 రోజుల్లో పోలింగ్
- ప్రస్తుత ఓటర్ లిస్ట్‌లో లేని వారిని గుర్తించి కొత్తగా ఓటర్లను నమోదు చేసేందుకు ఆశావహులు కసరత్తు
- ఇతర ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్న వారిని పట్టణాల్లోకి మార్చే పనిలో వారంతా తలమునకలై ఉన్నారు.
- అభ్యర్థి ఎన్నికల బరిలో పోటీ చేయాలంటే అర్హతలు, వ్యయ పరిమితి ఇతర అంశాలపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్**

రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 27వ తేదీన సాయంత్రం షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) సన్నాహాలు చేస్తోంది. ఆ రోజున ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశాన్ని నిర్వహిస్తారు. ఎన్నికల తుది ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన అనంతరం షెడ్యూలును విడుదల చేసే అవకాశం ఉంది. ఫిబ్రవరి 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విషయం

- మిగతా3లో



## కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా?

- కేంద్రమంత్రి బండి సంజయ్
- ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి
- ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది
- కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు
- మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా?



## అమెరికాలో మంచు తుపాను విలయతాండవం

- 16 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ, 8,000 విమానాలు రద్దు!
- అమెరికాను ముంచెత్తుతున్న భారీ మంచు తుపాను
- దాదాపు 20 కోట్ల మంది ప్రజలపై తీవ్ర ప్రభావం
- 16కు పైగా రాష్ట్రాల్లో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ విధింపు
- వారాంతంలో 8,000కు పైగా విమాన సర్వీసులు రద్దు
- పలు ప్రాంతాల్లో విపత్తు స్థాయి మంచు పేరుకుపోయే ప్రమాదం

## జపాన్‌లోనూ మన యూపీఐ సేవలు

- భారత పర్యాటకులకు శుభవార్త!
- జపాన్‌లోనూ త్వరలో యూపీఐ చెల్లింపుల సేవలు
- పెరుగుతున్న భారత పర్యాటకుల కోసం కీలక నిర్ణయం
- ఎన్‌పీసీఐతో కలిసి ఎన్‌టీటీ డేటా ట్రయల్స్ నిర్వహణ
- 2026 ఆర్థిక సంవత్సరం నుంచి సేవలు ప్రారంభించే యోచన

## సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని
# దెబ్బతీసే యత్నం

- 'సైట్ విజిట్' అనే నిబంధనను కోల్ ఇండియా 2018లో పెట్టింది
- "సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారు
- టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించాను
- సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్‌ఎస్ హయాంలోనే జరిగాయి"
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**హైదరాబాద్**

తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. 'సైట్ విజిట్' అనే నిబంధనను కోల్ ఇండియా 2018లో పెట్టిందని చెప్పారు. దీని ప్రకారమే సింగరేణి 2021లో సైట్ విజిట్‌ను తప్పనిసరి చేసిందన్నారు. 2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. సింగరేణి అనేది స్వయంప్రతిపత్తి సంస్థ అని, సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని చెప్పారు. ప్రజాభవన్‌లో భట్టి మీడియాతో మాట్లాడారు. "సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించాను.


- మిగతా3లో

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి

## అమ్మాయిలంటే పవర్, బాధ్యత కాదు



- హోంమంత్రి అమిత్‌షా
- దేశ నిర్మాణంలో బలమైన శక్తి..
- మహిళలు భారతదేశ ప్రగతికి ముందుండి నడిపిస్తున్నారు
- మోడీ ప్రభుత్వ మహిళా నేతృత్వ అభివృద్ధి మంత్రం నారీ శక్తిని ప్రగతిలో అగ్రస్థానంలో నిలబెట్టింది
- ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాలికలకు సమ ప్రాధాన్యత లభించంలేదు.



- దావోస్‌లో ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటన
- భారీ పెట్టుబడులతో రానున్న బడా సంస్థలు
- మౌలిక సదుపాయాలు ఉపాధి, మెరుగైన జీవనం
- నగరానికి రానున్న మొదటి అంతర్జాతీయ బ్యూటీ టెక్ హబ్

## దావోస్ వేదికగా
# రాచబాట
## భాగ్యనగరానికి బడా సంస్థలు

**హైదరాబాద్**

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలను ప్రపంచానికి వివరించడంతో పాటు పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం పర్యటన ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం, పారిశ్రామికవేత్తలు, నిపుణులతో చర్చలు జరిపింది. ఏఐ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలతో 12 ముఖాముఖి సమావేశాలు, రెండు కీలక సెషన్లలో

- మిగతా3లో

# అమ్మాయిలంటే పవర్, బాధ్యత కాదు



కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు కేవలం బాధ్యత మాత్రమే కాదని,వారు దేశ నిర్మాణంలో బలమైన శక్తి అని, మహిళలు భారతదేశ ప్రగతికి ముందుండి నడిపిస్తున్నారంటూ ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. అందరికీ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి బాలికలు కేవలం మన బాధ్యతలు మాత్రమే కాదు, వారు అపారమైన శక్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి, రాణి వేలు నాచియార్, మూలా గభారు , ప్రీతిలత వాడేదార్ వంటి వారు ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో ,స్ఫూర్తితో నింపుతారు." అని ట్వీట్ చేశారు. భారతదేశ అభివృద్ధి గాథలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ మోడీ ప్రభుత్వ మహిళా నేతృత్వ అభివృద్ధి మంత్రం నారీ శక్తిని ప్రగతిలో అగ్రస్థానంలో నిలబెట్టిందనీ, నేడు మహిళలు దేశ అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు.

**నేషనల్ గర్ల్ ఛైల్డ్ డే- లక్ష్యాలు**

ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాలికలకు సమ ప్రాధాన్యత లభించంలేదు.ఈ వివక్షను తొలగించి, ఆడపిల్లలకు కూడా అబ్బాయిలతో సమానంగా ఆహారం, విద్య, గౌరవం దక్కాలనేది ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం.

బాలికల డ్రాపౌట్ రేటును తగ్గించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడం ఈ కాన్సెప్ట్‌లో కీలక భాగం. విద్యాపరంగా వారు సాధికారత సాధించినపుడే ఆర్థికంగా కూడా వారు సాధికారత సాధించగలరు.

ఆడపిల్లలపై జరుగుతున్న దాడులు, వేధింపులు మరియు బాల్య వివాహాలను అరికట్టడం.

ఉద్యోగం, వివాహం, ఆరోగ్యం తదితర అంశాలలో స్వయం నిర్ణయం తీసుకునేలా తామే తీసుకునేలా వారిని శక్తివంతులను చేయడం. స్వతంత్రులుగా తీర్చిదిద్దడం.

లింగ నిష్పత్తి ఆడపిల్లల సంఖ్యను పెంచడం మరియు భ్రూణహత్యలను అరికట్టడం.

"బేటీ బచావో - బేటీ పఢావో" అనే నినాదం ఇందులోభాగంగా వచ్చిందే.

అలాగే బాలికల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం కొన్ని చట్టాలు కూడా ఉన్నాయి.

బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006

లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం, 2012

జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015


వీటితోపాటు చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు ట్రాక్ చైల్డ్ పోర్టల్ వంటి సేవలను అందిస్తుంది, ఇది తప్పిపోయిన పిల్లలను రక్షించేందుకు ఉద్దేశించినవి.

# అమెరికాలో మంచు తుపాను విలయతాండవం



అమెరికా చరిత్రలోనే అత్యంత తీవ్రమైన మంచు తుపానుల్లో ఒకటి దేశాన్ని అతలాకుతలం చేస్తోంది. టెక్సాస్ నుంచి న్యూ ఇంగ్లాండ్ వరకు సుమారు 2,000 మైళ్ల విస్తీర్ణంలో ఈ తుపాను ప్రభావం చూపుతుండటంతో అగ్రరాజ్యం గజగజ వణికిపోతోంది. దాదాపు 20 కోట్ల మందికి పైగా ప్రజలు శీతల వాతావరణం, మంచు హెచ్చరికల నీడలో జీవిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాషింగ్టన్ డీసీతో పాటు అలబామా, జార్జియా, కెంటకీ, న్యూయార్క్, టెక్సాస్ సహా 16కు పైగా రాష్ట్రాలు ఇప్పటికే 'స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ'ని ప్రకటించాయి. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి పోలార్ వోర్టెక్స్ కారణంగా దూసుకొస్తున్న అతి శీతల గాలులు, శక్తివంతమైన తుపాను వ్యవస్థతో కలవడంతో ఈ విపత్కర పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా దేశంలోని తూర్పు భాగమంతా భారీ హిమపాతం, గడ్డకట్టే వర్షం (ఫ్రీజింగ్ రెయిన్), స్లీట్ (మంచుతో కూడిన వర్షం)తో అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా సదరన్ ప్లెయిన్స్, లోయర్ మిసిసిపీ వ్యాలీ, టెన్నెస్సీ వ్యాలీ, ఆగ్నేయ రాష్ట్రాల్లో కొన్నిచోట్ల "విపత్తు స్థాయి"లో మంచు పేరుకుపోయే ప్రమాదం ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం (చీబో) హెచ్చరించింది. "ఇది చాలా తీవ్రమైన తుపాను" అని యూఎస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ వాతావరణ శాస్త్రవేత్త జాకబ్ ఆషర్‌మాన్ అభివర్ణించారు. ఈ మంచు తుపాను కారణంగా దేశవ్యాప్తంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ అవేర్ డేటా ప్రకారం, ఈ వారాంతంలో (శని, ఆదివారాలు) ఇప్పటివరకు 8,000కు పైగా విమానాలను రద్దు చేశారు. డెల్టా, అమెరికన్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన సంస్థలు ప్రయాణ హెచ్చరికలు జారీ చేసి, టికెట్ మార్పు రుసుములను రద్దు చేశాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఫ్రీబూా) కూడా టెక్సాస్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు పలు విమానా శ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోవచ్చని హెచ్చరించింది. మంచు ప్రభావం కేవలం ప్రయాణాలకే పరిమితం కాలేదు. గడ్డకట్టే వర్షం కారణంగా విద్యుత్ తీగలపై అంగుళం మందం వరకు మంచు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల విద్యుత్ లైన్లు తెగిపోయి, చెట్లు కూలిపోయి సుదీర్ఘకాలం పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెక్సాస్‌లో ఇప్పటికే దాదాపు 20,000 మంది, ఓక్లహోమా, ఆర్కాన్సాస్‌లలో వేలాది మంది విద్యుత్ లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. 2021 నాటి విద్యుత్ సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకున్నామని, ఈసారి విద్యుత్ గ్రిడ్‌ను సిద్ధంగా ఉంచామని టెక్సాస్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ దాదాపు 30 సహాయక బృందాలను సిద్ధంగా ఉంచింది. ఆహారం, దుప్పట్లు, జనరేటర్లను కీలక ప్రాంతాలకు తరలించింది. పలు రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్ దళాలను మోహరించారు. వాషింగ్టన్ డీసీ మేయర్ మురియల్ బౌజర్ మాట్లాడుతూ, "మేము అధికారికంగా స్నో ఎమర్జెన్సీ, స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీని ప్రకటించాం" అని తెలిపారు. చికాగోలో పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, లూసియానాలో కార్నివాల్ పరేడ్‌లు, నాష్‌విల్లేలో పలు కార్యక్రమాలు రద్దయ్యాయి. ఈ తుపాను సోమవారం వరకు కొనసాగి, న్యూయార్క్, బోస్టన్ వంటి ప్రధాన నగరాలపై ప్రభావం చూపనుంది. తుపాను తగ్గుముఖం పట్టినా, ఆ తర్వాత కూడా అత్యంత శీతల గాలులు, ప్రమాదకరమైన వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఈసారి రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా
# యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్



భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమెతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఇరుపక్షాల సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. ఢిల్లీ విమానాశ్రయంలో ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాలైన భారత్, ఈయూల మధ్య పరస్పర విశ్వాసం, భాగస్వామ్య విలువలతో బంధం బలపడుతోందని భారత విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఎక్స్ లో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఈయూ విదేశాంగ విధాన చీఫ్ కజా కల్లాస్ కూడా ఢిల్లీకి వచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఈయూ నేతల పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈయూ దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. బలమైన భారత్-ఈయూ భాగస్వామ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని, సరఫరా గొలుసులను పటిష్టం చేయగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు వస్తున్న ఈయూ నేతలు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్-ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య వాణిజ్యం, భద్రత, సాంకేతికత వంటి అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో పాటు భారత్-ఈయూ బిజినెస్ ఫోరమ్‌ను కూడా నిర్వహించనున్నారు.

## 'సర్'తో బీజేపీకే లాభం..
## తగినంత సమయం ఇవ్వాలి: అమర్త్య సేన్

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)తో ముస్లింలకు అన్యాయం జరుగుతుందని, దీనివల్ల బీజేపీకే లాభం కలుగుతుందని నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ అన్నారు. శనివారం ఆయన ఒక మీడియా సంస్థతో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్ చేపడుతున్న తీరును తప్పుబట్టారు. నకిలీ ఓట్లను తొలగించేందుకు, అర్హులైన ఓటర్లను గుర్తించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (సర్) చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఓటర్లు తమకు సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పించాలి. అన్ని డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటేనే ఓటరుగా నమోదు చేస్తారు. లేకుంటే ఓట్లను తొలగిస్తారు. దొంగ ఓట్లను గుర్తించేందుకు ఈ పని చేస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతుంటే.. బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు ఈసీ ఈ పని చేస్తోందని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పుడు 'సర్' అంశంపై ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ స్పందించారు. ఆయనకు కూడా ఈసీ ఇటీవల 'సర్' గురించి నోటీసులు జారీ చేసింది. అంటే.. ఆయన వయసుకు, తన తల్లి వయసుకు మధ్య 15 ఏళ్లు మాత్రమే తేడా ఉండటంపై ఈసీ వివరణ కోరింది. ఇందుకు తగిన డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే 'సర్'పై అమర్త్య సేన్ స్పందించారు. "పశ్చిమ బెంగాల్ లో 'సర్' వేగంగా చేపట్టడం వల్ల ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉంది. ప్రజలు వేగంగా తగిన డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. ఇది అందరికీ వీలుకాదు. చాలామంది దగ్గర డాక్యుమెంట్లు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో నా దగ్గరే బర్త్ సర్టిఫికెట్ లేదు. డాక్యుమెంట్లు సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోతారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయలేరు. దీనివల్ల ముస్లింలు, ఇతర అణగారిన వర్గాలు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. 'సర్' ప్రక్రియ మంచిదే. కానీ, దీనికి తగినంత సమయం ఇవ్వాలి.

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## గవర్నర్ పదవిని అవమానించారు






తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ విమర్శలు చేశారు. తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ ప్రసంగిస్తూ.. సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజున ఆర్ఎన్ రవి ప్రసంగించకుండా గవర్నర్ పదవిని అవమానించారన్నారు. గతంలో ఏ గవర్నర్లు కూడా ఇలా ప్రవర్తించలేదని అసహనం వ్యక్తంచేశారు. మాజీ సీఎంలు అన్నాదురై, కరుణానిధి, ఎం.జి.రామచంద్రన్, జయలలిత చూడని రాజకీయ సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్నానని అన్నారు. ఇటువంటి సంక్షోభాలు తనకు కొత్త కాదని, ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించానని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా, జాతీయ గీతాన్ని ప్లే చేయాలని గవర్నర్ పట్టుబట్టారని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రసంగం ముగింపులో జాతీయ గీతాన్ని ప్లే చేస్తామని చెప్పినా వినకుండా సభ మధ్యలో వెళ్లిపోయారన్నారు. తన స్థానాన్ని గౌరవించని వారు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశభక్తి గురించి తమకు ఎవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఎయిరిండియాకు రూ. 1,100కోట్ల బీమా సొమ్ము..! ఇటీవల జరిగిన తమిళనాడు తొలి శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుంచి నిష్క్రమించారు. తమిళ తల్లి ప్రార్థనా గీతం పూర్తవగానే జాతీయగీతం ఆలపించకుండా ఆ గీతాన్ని, ప్రసంగ సమయంలో పలుమార్లు మైక్ కట్ చేసి తనను అవమానించారని గవర్నర్ పేర్కొన్నారు. అందుకే సభ నుంచి బయటకు వచ్చేసినట్లు వివరణ ఇచ్చారు. కాగా ఆర్.ఎన్.రవి శాసనసభ సమావేశాల నుంచి బయటికెళ్లడం వరసగా ఇది నాలుగోసారి.

## జపాన్‌లోనూ మన యూపీఐ సేవలు

భారతదేశపు విజయవంతమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) తన సేవలను మరో దేశానికి విస్తరించనుంది. నిక్కీ ఆసియా నివేదిక ప్రకారం, త్వరలో జపాన్‌లో కూడా యూపీఐ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం జపాన్‌కు చెందిన ప్రముఖ ఐటీ సంస్థ ఎన్‌టీటీ డేటా... నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. జపాన్‌కు వెళ్లే భారత పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో వారికి చెల్లింపులను సులభతరం చేయడమే ఈ చర్య ముఖ్య ఉద్దేశం. 2025లో సుమారు 3.15 లక్షల మంది భారతీయులు జపాన్‌ను సందర్శించారు. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 35 శాతం అధికం. ఈ క్రమంలో, 2026 ఆర్థిక సంవత్సరంలో జపాన్‌లో యూపీఐ ట్రయల్స్ నిర్వహించాలని ఎన్‌టీటీ డేటా, ఎన్‌పీసీఐ ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే, భారత పర్యాటకులు జపాన్‌లోని దుకాణాల్లో తమ యూపీఐ యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా చెల్లింపులు చేయవచ్చు. ఈ మొత్తం వారి భారత బ్యాంకు ఖాతాల నుంచి డెబిట్ అవుతుంది. భారత్, జపాన్ పేమెంట్ నెట్‌వర్క్‌లను అనుసంధానించే ప్రక్రియపై ఇరు సంస్థలు పనిచేస్తున్నాయి. 2016లో ప్రారంభమైన యూపీఐ, భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందింది. ఇప్పటికే భూటాన్, సింగపూర్, ఫ్రాన్స్, యూఏఈ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలను ప్రవేశపెట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా అంతర్జాతీయ ద్రవ్య నిధి యూపీఐని అభివర్ణించిన విషయం తెలిసిందే.

## ఒకటి నుంచి 50 వరకూ రాయలేదని..



ఫరీదాబాద్: హర్యానాలోని ఫరీదాబాద్‌లో సభ్య సమాజం తలదించుకునే అమానుష ఘటన వెలుగు చూసింది. కేవలం హోంవర్క్ చేయలేదన్న చిన్న కారణంతో ఓ కసాయి తండ్రి తన నాలుగేళ్ల కూతురిని అతి కిరాతకంగా హతమార్చాడు. బల్లబ్‌గఢ్‌కు చెందిన కృష్ణ జైస్వాల్ (31) తన కుమార్తె వంశిక (4) హోంవర్క్‌లో ఒకటి నుండి 50 వరకు అంకెలు రాయలేకపోయిందన్న కోపంతో విచక్షణ కోల్పోయాడు. చపాతీలు చేసే కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో ఆ చిన్నారి కుప్పకూలిపోయింది. అనంతరం, నిందితుడు ఈ హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడిన కుమార్తెను బల్లబ్‌గఢ్‌లోని సివిల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి, మెట్లపై నుంచి జారిపడిందని వైద్యులను నమ్మించే ప్రయత్నం చేశాడు. ఆమె శరీరంపై పలు గాయాలు, ఫ్రాక్చర్లు, తలకు తీవ్రమైన దెబ్బలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తొలుత ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఈ ఘాతుకం జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్న నిందితుని ఆరేళ్ల కుమారుడు నిజాన్ని బయటపెట్టాడు. తన సోదరి అంకెలు రాయలేకపోయినందుకు తండ్రి ఎలా కొట్టాడో ఆ బాలుడు తన తల్లికి, ఆపై పోలీసులకు వివరించాడు. భార్య ఫిర్యాదు, బాలుని వాంగ్మూలం ఆధారంగా నిందితుడు కృష్ణ జైస్వాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన పోలీసులు అతనిని ఫరీదాబాద్ కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ నిమిత్తం న్యాయస్థానం అతడిని ఒక రోజు పోలీస్ రిమాండ్‌కు పంపింది.

# గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

ప్రజా సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి..
పూర్తయిన తొలిదశ నూతన సర్పంచుల శిక్షణా తరగతులు..
జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

**మంచిర్యాల,జనవరి24(సూర్యరేఖ)**ంగ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు.శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలి దశలో 101మందికి 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణలో చెన్నూర్ జైపూర్ హాజీపూర్ లక్సెట్టిపేట, భీమారం మందమర్రి మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం,జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని,సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ గ్రామాలను100 శాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని,గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులు ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.తమ గ్రామాల్లో అమలవుతున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు,ఆర్థిక వ్యవస్థ,పాలన విధానాలు, నిబంధనలు,నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు.శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు,గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలుఅమలు విధానం,ఆర్థిక నిర్వహణ,బడ్జెట్ తయారీ,ఖాతాల నిర్వహణ,గ్రామ పంచాయతీ రికార్డులు,రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత బాధ్య,మహిళా సాధికారత సామాజిక న్యాయం, సమానత్వం స్వచ్ఛ భారత్,హరిత హారం,పరిశు భ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు వినతులు ఫిర్యాదుల పరిష్కారం,గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు



సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని,సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం,స్థలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని,శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మాస్టర్ ట్రైనర్,కొమ్మర సతీష్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్,సాయి వెంకట్ రెడ్డి మండల పంచాయతీ అధికారులు శ్రీపతిబాపురావు వేదాల శ్రీనివాస్, బుగ్గరాం శ్రీనివాస్,సతీష్ రెడ్డి సత్యనారాయణరెడ్డి, మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్ వెంకటేష్,మహేష్, సత్యనారాయణ వెంకటేశ్వర్లు,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేందర్ పంచాయతీ కార్యదర్శులు సుమన్, నరేందర్ నాగరాజు,జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్,ప్రజ్ఞ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడ శ్రీమన్నారాయణ వెంకటేశ్వరస్వామి జాతరకు ఏర్పాట్లు పూర్తి

జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి అనుగ్రహం ఉండాలి..
కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపఅధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్..

**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి రోజున స్వామివారి కళ్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామఉపాధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా బొమ్మన శ్రీనివాస్ మాట్లాడుతూ...చల్మెడలో స్వయంభుగా వెలిసిన శ్రీమన్నారాయణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా రథసప్తమి రోజున స్వామివారిని పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మెదక్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,ల కుటుంబ సభ్యులతో హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది.అలాగే నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజా



ప్రతినిధులు మండల మరియుగ్రామ ప్రజలు తిరుమలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పాలకవర్గం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే



వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడుతారు.కోరుకున్న వారికి కొంగు బంగారం ఆబండ తిరుమలనాథ స్వామి అని, స్వామివారి బ్రహ్మోత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు .

# ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలి

బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు..

**మంచిర్యాల,జనవరి24(సూర్యరేఖ)** ఎన్నికల మేనిఫెస్టోని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని చేపట్టారు.మేనిఫెస్టో అమలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం మంచిర్యాల పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని తపాల కార్యాలయంలో పోస్ట్ బాక్స్ లో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు వేశారు.ఈ సందర్భంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో అంశాలపై నాయకులు మాట్లాడుతూ...మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని,ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ లో బీసీలకు రిజర్వేషన్ 42శాతం అమలు చేస్తామని, విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి పూచీకత్తులేని పది లక్షల వరకు రుణాలు అందిస్తామని,ఎంబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని,అన్ని జిల్లా కేంద్రాలలో 50కోట్లతో బీసీ భవనాలు నిర్మిస్తామని, ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని,బీసీ ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ప్రతి లక్షల ఆర్థిక సహాయం,స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెడతామని,ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అంటే బీసీ సమాజాన్ని నమ్మించి మోసం చేయడమే అవుతుందని



మండిపడ్డారు.ఇప్పటికైనా మేనిఫెస్టోను అమలు చేయని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య సదానందం రామగిరి రాజన్నచారి, చెలిమెల అంజన్న,వేముల అశోక్,కీర్తి బిక్షపతి, సంతోష్, సత్యనారాయణ అంకం సతీష్,ఆరిందల రాజేశం ధర్మాజీ మల్లేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం..



**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం అంగన్వాడీ పర్యవేక్షణ సహాయ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీలసురేష్, అంగన్వాడీ టీచర్ గుగ్లోత్ స్వప్న,కార్యదర్శిఎండీ.ఆరిఫ్ హుస్సేన్,హెచ్ఎం ఉమారాణి,ఏఎన్ఎంనిర్మలా, ఏంఎల్ హెచ్ పి.సౌజన్య,ఆశ వర్కర్ స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో భక్తులకు భగీరథ త్రాగునీటి సౌకర్యం..



**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండలం చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా వచ్చిన భక్తులకు త్రాగునీటి ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,లు పరిశీలించారు.త్రాగునీటి విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరం త్రాగునీటి సరఫరాను మిషన్ భగీరథ జిల్లాఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ కుమార్ గ్రిడ్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి,ఆదేశాల మేరకు నిరంతరంగా త్రాగునీరు అందిస్తామన్నారు. జాతరకు వచ్చిన భక్తులు తాగునీటి సౌకర్యాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు.

## బాలికల విద్య దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది..

విద్యే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ సేవా కార్యక్రమం..
బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ..
యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్



**చెన్నూర్,జనవరి 24(సూర్యరేఖ)** బాలికల విద్య సామాజిక మార్పుకు నాంది,అది దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్ అన్నారు.అంతర్జాతీయ విద్యాదినోత్సవం మరియు బాలికల దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భీమారం గ్రామంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్ మాట్లాడుతూ...విద్యే సమాజాభివృద్ధికి మూలాధారం అని,బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్,అయిత అనూషనరేష్,ఆవిడపు రవితేజ,సంధన వేణి అజయ్ కుమార్,పూసాల కిరణ్య బాబు,సాయితేజ గౌడ్,ప్రసాద్,బాణేష్,సమ్మయ్యతో పాటు స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితంగానే 144 చర్చీలకు రూ.53లక్షల నిధులు మంజూరు..

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జనవరి24(సూర్యరేఖ)** సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితంగానే క్రిస్మస్ వేడుకలకు చర్చిలకు నిధులు మంజూరు అయ్యాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 144 చర్చిలకు రూ.53 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఉప్పల్ లో శనివారం నియోజకవర్గంలోని చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలోని 14చర్చిలకు రూ.లక్ష చొప్పున, మరో 130 చర్చిలకు రూ.30 వేల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఎహెజ్కేయిల్,సద్గుణ రావు,త్రిమూర్తులు, ప్రభాకర్ ఆగంరెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,లూథర్,పుష్ప రాజు,వరప్రసాద్ రావు,మనోహర్ మరియు పాస్టర్ పాల్గొన్నారు.





# చిల్కానగర్ బొడ్రాయి పరిసర ప్రాంతాల్లో వాటర్ వర్క్ అధికారులతో విస్తృతంగా పర్యటించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల




**ఉప్పల్,జనవరి24(సూర్యరేఖ)** చిల్కానగర్ బొడ్రాయి,శివాలయం వీధిలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో వాటర్ వర్క్స్ అధికారులతో శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటించారు.చిల్కానగర్ బొడ్రాయి శివాలయం వెనకాల వీధులలో,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజ్ పైప్ లైన్ ఓవర్ ఫ్లోసమస్యతో ఇబ్బంది పడుతున్నా బస్తీ వాసులు కార్పొరేటర్ బనాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కి సమస్య విన్నవించుకోవడం జరిగింది.వెంటనే నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు డీ.జీ. ఎం.రజనీకాంత్ మేనేజర్ సత్యనారాయణ వారి సిబ్బందితో కలిసి బాగా దెబ్బతిన్న డ్రైనేజ్ పైప్ లైన్లను పర్యవేక్షించడం జరిగింది.వెంటనే వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులకు నూతన పైప్ లైన్లకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ వాసులతో మాట్లాడుతూ...ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ గీతాతో వెంటనే నూతన డ్రైనేజీ పైప్లైన్ లకు మంజూరు చేయించి కొత్త లైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వెనకాల వీధిలో డ్రైనేజ్ సెల్లార్ లోకి ఇంకుతున్నాయని,బస్తీ పుర ప్రముఖులు రైల్వే అంజయ్య,మొట్టే రమేష్ లు చెప్పిన వెంటనే పాత డ్రైనేజ్ పైప్ లైన్ ను తొలగించి కొత్త పైపులైను ఏర్పాటు చేయడం జరిగింది.చెప్పిన వెంటనే స్పందించిన కార్పొరేటర్ వాటర్ వర్క్స్అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞత లు తెలిపారు.వఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,అశోక్ చారి సుందర్,రవీందర్ గౌడ్,షఫీ హనీఫ్ బాలేం దర్ వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర, ఉపేందర్,రైల్వే అంజయ్య,బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలు ఏది.?

**హామీల అమలులో సర్కారు విఫలం.!**
**అన్నదాతలకు అందని సాయం..**
**పంట భీమాపై కేంద్రానికి పంపని నివేదికలు..**
**రుణమాఫీ అసంపూర్ణం..అన్నదాతల ఆవేదన**
**మహిళలకు రూ.2500 ఏమాయే.!**
**రైతు రక్షణ సమితి జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్**



**మెదక్,జనవరి 24(సూర్యరేఖ)** దేశానికి అన్నం పెట్టే అన్నదాత ఈరోజు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శనివారం తెలంగాణ రైతు రక్షణ సమితి మండిపడింది. రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా, రైతులకు ఇచ్చిన 'రైతు భరోసా'ముచ్చటే లేదని, రుణమాఫీ కూడా అసంపూర్ణంగా మిగిలిపోయిందని, ఆసంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.

**-అప్పుల పాలు చేస్తున్న'భరోసా'జాప్యం..**

ప్రతి ఏటా పంట పెట్టుబడికి సకాలంలో అందాల్సిన 'రైతు భరోసా'ఈసారి కూడా రైతులకు అందలేదు.దీంతో అన్నదాతలు విధిలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. "సకాలంలో భరోసా నిధులు వేయకపోవడం వల్ల రైతులు అప్పుల ఊబిలోకి వెళుతున్నారు.రైతు సంక్షేమంపై మాటలే తప్ప, చేతల్లో ప్రభుత్వం శూన్యం"అని చంద్రశేఖర్ విమర్శించారు.

**-నష్టపోయిన రైతుకు రూపాయి సాయం లేదు..**

గడిచిన రెండేళ్లలో అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని,ధాన్యం రంగు మారి రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. అధికారులు వచ్చి సర్వేలు చేసినా, నివేదికలు ప్రభుత్వానికి చేరినా రైతుకు మాత్రం ఒక్క రూపాయి సాయం అందలేదు.పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సరైన నివేదికలు పంపడంలో సమన్వయం వహించడం లేదని,దీనివల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా నిలిచి పోతున్నాయని ఆయన ఆరోపించారు.

**-ఫసల్ బీమా ఎక్కడ.?**

రాష్ట్రంలో వెంటనే పంట బీమా అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి డిమాండ్ చేసింది. "కేంద్ర ప్రభుత్వ'ఫసల్ బీమా యోజన'లో పంట భీమాను చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి.అప్పుడే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతుకు ఆర్థిక భరోసా లభిస్తుంది.కానీ సర్కారుకు ఆదిశగా ఆలోచన లేదు"అని చంద్రశేఖర్ దుయ్యబట్టారు.

**-ప్రభుత్వం కళ్లు తెరవాలి..**

అసంపూర్ణ రుణమాఫీ,అకాల వర్షాల నష్టంపై మొండిచేయి చూపడం,రైతు భరోసాలో జాప్యం.. ఇవన్నీ చూస్తుంటే ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని,పంట నష్టాన్ని భీమా పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హెచ్చరించింది.

**-మహిళలకు రూ.2500 ఏమాయే.!**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు రూ.2500 ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని తెలంగాణ రైతు జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యతోనే బాలికల బంగారు భవిష్యత్తు..





**మెదక్‌లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు**

**అదనపు ఎస్పీ మహేందర్**

**మెదక్,జనవరి24(సూర్యరేఖ)**జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ రెసిడెన్షియల్ స్కూల్ /కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు ఎస్పీ,నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని తెలిపారు.ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి,పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్య అనేది బాలికలకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని,అది భవిష్యత్తును మార్చే శక్తిని ఇస్తుందని అన్నారు.బాలికల రక్షణ, భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించిన ఆయన,అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని,ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో షీటీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ మహిళలు, బాలికల భద్రత కోసం పనిచేస్తున్నాయని, అవసరమైన సందర్భాల్లో వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు.సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.ఈ సందర్భంగా 10వతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులను సత్కరించి,నాటకాలు,క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ంచివరగా బాలికల రక్షణ, విద్య,అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ విజయ,డీడబ్ల్యూఓ హేమ భార్గవి,ప్రిన్సిపాల్ తార సింగ్,భరోసా కోఆర్డినేటర్ సౌమ్య,లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత,సీడీపీఓ వెంకటరమణమ్మ, ఐసీపీఏస్ కోఆర్డినేటర్ రాహుల్,తల్లిదండ్రులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాచారంలో డివిజన్‌లో థీమ్ పార్కు ఏర్పాటుకు కృషి..

**నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్**




**ఉప్పల్,జనవరి24 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పక్కన ఇందిరానగర్ వైపు లక్ష్మీ స్టాచ్ కంపెనీ బౌండరీకి అనుకొని ఉన్న బఫర్ జోన్‌లో డివిజన్ ప్రజల కోసం థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో శనివారం సంబంధిత అన్ని విభాగాల అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ పరిశీలనలో నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందం,ఉప్పల్ జోన్ టౌన్ ప్లానింగ్ సిపి.కృష మోహన్,ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. కార్పొరేటర్ స్థలం గురించి వివరిస్తూ గతంలో ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే వర్షం నీరు,మురుగునీరు సుమారు రెండు ఎకరాల స్థలంలో కుంటగా ఏర్పడి నీళ్లు నిలిచి ఉంటుండేదని ఈ సమస్యను రూ.2.5 కోట్లతో డ్రైనేజీ నిర్మించి పరిష్కరించామని తెలియజేశారు. ప్రస్తుతం స్థలంలో నీళ్లు నిలవకుండా ఖాళీగా ఉండడంతో కబ్జా ప్రయత్నాలు జరగకుండా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి,ప్రజల అవసరాల దృష్ట్యా థీమ్ పార్క్ లేదా హిందువులకు,ముస్లింలకు, క్రిస్టియన్లు స్మశాన వాటికలలు ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులు పరిశీలన అనంతరం త్వరలో ఫెన్సింగ్ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ.రామకృష్ణ,ఏఈ. ఆంజనేయులు,డిఈ.ఉమామహేశ్వరి,రెవెన్యూ ఇండస్ట్రియల్ ఏఈ.భరత్ రెడ్డి,మేనేజర్ విజయ్, అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 24 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఎల్.సీ మహేష్ కుమార్ గౌడ్ ని కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నాయకులు కూరాకుల కృష్ణ బృందం మర్యాదపూర్వంగా కలసి,శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ...కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంఅని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల భవిష్యత్తు కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,పట్టణాలతో పాటు గ్రామాల అభివృద్ధికి కట్టుపడి ఉందన్నారు.ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం,అభివృద్ధి అందించడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజాప్రభుత్వ లక్ష్యం కేవలం అధికారంలో ఉండటం కాదు ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడం అని ఆయన వివరిస్తూ,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఎం.ఎల్.సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి సన్మానించిన వారిలో నాయకులూ కొమిడి వెంకట్ రెడ్డి,జనార్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు..



**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలో షౌకత్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో గ్రామంలో ఐమాక్స్ వీధి లైట్లను వేయించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మడావత్ సునీత మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీకి గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూరారాములు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ మాజీ ముఖ్య మంత్రి దివంగత కర్పూరి ఠాకూర్‌కు బీజేపీ నేతలు ఘన నివాళులు..





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి24 (సూర్యరేఖ)** బీహార్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించిన"జన నాయకుడు "భారత రత్న దివంగత కర్పూరి ఠాకూర్ జయంతిని పురస్కరించుకొని నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు,బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహ కార్యదర్శి ప్రభు పూజారి తదితర ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆయన పేరున 100 రూపాయల స్మారక నాణెం విడుదల,బక్సర్లోని జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ విధి మహావిద్యాలయ (లాకాలేజీ) కూడా అతని పేరు మీదనే,బీహార్ ప్రభుత్వం మాధేపురాలో జన్నాయక్ కర్పూరి ఠాకూర్ మెడికల్ కాలేజీని ప్రారంభించిందన్నారు. ఆయన జ్ఞాపకార్థం తపాలాశాఖ ఒక స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసిందని,ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడన్నారు.

# బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతర కృషి





**ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,జనవరి 24(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి పట్టణంలోని పదమూడవ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తోందని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వంటి పనులు పూర్తి అయితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. పదవ వార్డు నుంచి పదమూడవ వార్డు వరకు గాంధీనగర్ ప్రాంతంలో సుమారు ఒక కోటి నలభై రెండు లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు మరియు డ్రైనేజీ అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పనుల అమలులో ప్రజాప్రతినిధులు




బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పదమూడవ వార్డులో అభివృద్ధి పనుల కోసం నిరంతరం శ్రమిస్తున్న తాజా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ కృషి అభినందనీయమని ప్రశంసించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం ముందుండే నాయకుడు బండి ప్రభాకర్ అని తెలిపారు. అనంతరం బండి ప్రభాకర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నాయకత్వంలోనే బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి బాట పట్టిందని అన్నారు.ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం ఇచ్చి నిధులు తీసుకువచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత సేవ చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, చిన్న రాజాం, మాజీ కౌన్సిలర్లు,యువజన నాయకులు, బండి రాము మైనార్టీ నాయకులు, మహిళలు బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం...

# మంటల్లో చిక్కుకున్న ఇద్దరు పిల్లలు





**నాంపల్లి,హైదరాబాద్, జనవరి24(సూర్యరేఖ)** నాంపల్లిలోని చీరక్‌గల్లి లైన్‌లోని ఫర్నిచర్ దుకాణంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దాంతో ఆప్రాంతంలో భయాందోళనలు చెలరేగాయి.నాలుగు అంతస్తుల భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్లో మంటలు ప్రారంభమై త్వరగా పైకి వ్యాపించాయని, మంటలు చాలా గంటల పాటు తీవ్రంగా ఎగసిపడ్డాయని, స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక చర్యలను ప్రారంభించారు. మంటలను అదుపు చేయడానికి దాదాపు 25 అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయని అధికారులు తెలిపారు.పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ, పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో సహాయక చర్యలు కష్టంగా మారాయి.ప్రాథమిక సమాచారం ప్రకారం సంఘటన జరిగిన సమయంలో ఇద్దరు పిల్లలు భవనం లోపల ఉన్నారని,ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.భారీ పొగ మధ్య అగ్నిమాపక సిబ్బంది రక్షణ మరియు శోధన కార్యకలాపాలను కొనసాగించారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. మంటలను త్వరగా నియంత్రించడానికి మరియు లోపల చిక్కుకున్న వారి భద్రతను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రాణనష్టం మరియు అగ్ని ప్రమాదానికి గల కారణాల గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్య,జ్ఞానం,కళలకు ప్రతిరూపమైన శ్రీసరస్వతి దేవి ఆశీస్సులు మనందరిపై ఉండాలి..





**నాంపల్లి, హైదరాబాద్, జనవరి 24 (సూర్యరేఖ)** కార్వాన్ లోని శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పవిత్రమైన వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన హోమం, చిన్నారులకు ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల అనంత కృష్ణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వసంత పంచమి అనగానే విద్య,జ్ఞానం, కళలకు ప్రతిరూపమైన అధిష్ఠాన దేవత శ్రీసరస్వతి అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నామని, జ్ఞానం,వివేకం, సద్భావనలు పొందుతూ మనమందరం కలలు కన్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు.

## రజాక్ పల్లిలో గ్రామసభ..



**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో గ్రామంలో మహిళా భవనం, సీసీ కెమెరాలు,పారిశుద్ధం, తాగునీటి సమస్య,వీధి బల్బుల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోల్లర్ హ్యాండ్ బాల్ స్కాటింగ్ ఛాంపియన్షిప్ లో భారత్ మూడు జట్లు స్వర్ణ పథకాలు సాధించాయి..







**హైదరాబాద్,జనవరి24 (సూర్యరేఖ)** రోళ్లర్ హ్యాండబాల్ స్కాటింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నేపాల్ లో ఈ నెల 23, 24వ తేదీలో జరిగిన మొదటి ఇంటర్నేషనల్ రోల్లర్ హ్యాండబాల్ స్కాటింగ్ ఛాంపియన్షిప్ లో వివిధ దేశాల నుండి వచ్చినటువంటి అండర్ 9,అండర్12, అండర్ 14,అండర్ 17విభాగంలో పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ ఛాంపియన్షిప్ దక్షిణాసియా ఫెడరేషన్ ఆఫ్ స్పోర్ట్స్ ఫర్ ఆల్, మరియు రోలర్ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు.భారత్ నుండి నాలుగు విభాగంలో నాలుగు జట్లు పాల్గొని మూడు స్వర్ణ పతకాలు సాధించాయి.ఈ పోటీలలో ఇండియన్ సెక్రెటరీ టి.కె.తొంబురే,ఇండియన్ టీం కోచస్ సయ్యద్ ముక్తార్,సయ్యద్ అజార్ అలీ, సయ్యద్ నయీాబ్,టీం మేనేజర్ దుర్గా పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ అధికారిగా వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్‌గా సత్యనారాయణ

**సింగరేణిలో ఉత్తమ అధికారులు,ఉత్తమ ఉద్యోగుల ఎంపిక..**

**జిఎం ఎన్.రాధాకృష్ణ**



**మందమర్రి,జనవరి24(సూర్యరేఖ)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంకితభావంతో క్రమశిక్షణతో వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు గాను అధికారుల విభాగంలో ఏరియా ఉత్తమ అధికారిగా కాసిపేట 1గని డిప్యూటీ మేనేజర్ ఎం.వెంకటేష్,ఉత్తమ సింగరేణి యన్ గా కేకే ఓసిపి హెడ్ ఓవర్ మెన్ బత్తుల సత్యనారాయణ,లు ఎంపికయ్యారని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లలో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరచిన ఉత్తమ అధికారులను,ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి స్థాయి ఉత్తమ అధికారి,ఉత్తమ సింగరేణియన్ లుగా ఎన్నికైన ఇద్దరూ ఈ నెల26న కోత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో సంస్థ సి&ఎండి డి.కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం,ప్రశంసా పత్రం అంద చేయబడుతుందని తెలిపారు.అంతే కాకుండా పనిలో నిబద్ధత లేకుండా,బాధ్యతాయుత సేవలు, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించే ఉద్యోగులలో నుంచి మరో 10 మందిని ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఏరియా ఉత్తమ ఉద్యోగులను పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో రేపు నిర్వహించనున్న రిపబ్లిక్ వేడుకల్లో ఘనంగా సన్మానించి,బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో సిహెచ్ నర్సయ్య కోల్ కట్టర్ శాంతిఖని,మాటూరి రాజనర్సు సీనియర్ మైనింగ్ సర్దార్ శాంతిఖని, నాడెం సతీష్ కుమార్ ఎలక్ట్రిషన్ కాసిపేట 2 గని,మేకల కుమారస్వామి,కోల్ కట్టర్ కాసిపేట 2 గని,లంక లక్ష్మణ్ కోల్ కట్టర్ కాసిపేట1 గని,గొలుసుల వెంకటేష్,జనరల్ అసిస్టెంట్ కాసిపేట1 గని,బడుగు సంపత్ రావు,ఫిట్టర్ కేకే 5గని,బత్తిని రామన్న ట్రామర్ కేకే 5గని,కుర్రె రమేష్ ఈపీ ఆపరేటర్ కేకే ఓసిపి,దుర్గం రమేష్,కన్వేయర్ ఆపరేటర్ కేకే ఓసిపిలను ఎంపిక అయ్యారని జిఎం తెలిపారు.

# లారీ ఢీకొని 18గొర్రెలు మృతి.. మరో 5 గొర్రెలకు తీవ్ర గాయాలు

## అతివేగంగా గొర్రెల మందపైకి దూసుకొచ్చిన లారీ





**మందమర్రి,జనవరి24(సూర్యరేఖ) :** మందమరి జాతీయ రహదారి శివారులలోని అందుగుల పేట గ్రామపంచాయతీ కోరేగట్టు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.అజాగ్రత్తగా,అతి వేగంగా గొర్ల మందపైకి లారీ దూసుకెళ్లడంతో 18 గొర్రెలు మృతి చెందగా,మరో 5 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి.రోడ్డు దాటుతున్న గొర్రెలపై మంచిర్యాల నుండి మందమర్రి వైపు అతివేగంగా, జాగ్రత్తగా,నిర్లక్ష్యంగా వస్తున్న టిఎస్22 టీ 6939 లారీ ఢీకొనడంతో పట్టణ మున్సిపల్ పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు అర్కటి మొండి,అర్కటి సదానందం,చిట్టవేణి మల్లయ్య,లకు చెందిన మొత్తం 18 గొర్రెలు మృతి చెందాగా 5 గొర్రెల కాళ్లు పూర్తిగా విరిగాయి.గొర్రెల కళేబరాలతో జాతీయ రహదారి రక్త సిక్తం కాగా జంతు కలేబరాలతో,మాంసం ముద్దలతో జాతీయ రహదారి భయానకంగా మారింది.ప్రమాద విషయం తెలుసుకున్న మందమరి ఎస్సై జి నరేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన గొర్రెలను తక్షణమే చికిత్స అందించడంతో పాటు,అర్కటి మొండి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఆకుల శంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మందమరి ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## నేడు గగన్ పహాడ్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం.



**రాజేంద్రనగర్,జనవరి 24(సూర్యరేఖ)** గగన్‌పహాడ్ సెక్షన్‌లోని 33/11కేవీ సబ్–స్టేషన్ నిర్వహణ పనుల నిమిత్తం,ఈ క్రింది ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.హర్ష వర్ధన్ తెలిపారు.గగన్ పహాడ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు గ్రీన్ సిటీ,జల్‌పల్లి,శివాజీనగర్,జైభవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం15:00 గంటల వరకు జై భవాని, ఇండస్ట్రియల్, మెట్రో మాల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు మెట్రో మాల్ గగన్‌పహాడ్ గ్రామం,ఎస్సీ కాలనీ,కయ్యూమ్ వెంచర్, కరాచీ బేకరీ,గోశాల,పిలికాన్ రబ్బర్ ఫీడర్, ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు పుకట్ నగర్,పారిశ్రామిక ప్రాంతం, ఆర్ఈసీ ఫీడర్ పరిధిలో ఉదయం10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు ఆర్ఈసీ,బుడ్‌వెల్ రైల్వే స్టేషన్, పరివార్ దాబా, ప్రెస్టీజ్, డైమండ్ కాంటా,ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు శాతంరాయి గ్రామం ఫీడర్,శాతం

రాయి గ్రామం,బలహీన వర్గాలకాలనీ, పసబండ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 15:00 గంటల వరకు సాయంత్రం 15:00గంటల వరకు శాతంరాయి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో శాతంరాయి ఇండస్ట్రియల్,గోల్డ్ డ్రాప్ ఫీడర్ పరిధిలో

ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 15:00 గంటల వరకు సాయికాలనీ, వెంకటేశ్వరకాలనీ, బలహీన వర్గాలకాలనీ, బాసిరెడ్డికాలనీ, మీనాక్షి ఫీడర్ ఉదయం10:00 గంటల నుండి సాయంత్రం 15:00 గంటల వరకు మీనాక్షి పేపర్ ఇండస్ట్రీ,శాతంరాయి మెయిన్ రోడ్ గ్రామం,ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం15:00 గంటల వరకు మీనా కెమికల్ ఫీడర్ పరిధిలో పారిశ్రామిక ప్రాంతం, పుకట్ నగర్,త్రిశాల ఫీడర్ పరిధిలో ఉదయం10:00 గంటల నుండి సాయంత్రం 15:00 గంటల వరకు అపర్ణ కన్‌స్ట్రక్షన్, సుమధుర,త్రిశాల అపార్ట్‌మెంట్,విల్లాల ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## భారత ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటీషన్ ఉచిత శిక్షణ

**శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్‌పల్లిలో ప్రారంభం**



**శంకర్‌పల్లి,జనవరి 24 (సూర్యరేఖ)** భారత ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్‌పల్లిలో ఉచిత బేసిక్ బ్యూటీషియన్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ సీఈవో శ్రీలత శ్రావణ్ కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్స్ ద్వారా మొత్తం 25మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించబడుతుందని, కోర్సు వ్యవధి ఒక నెల కాగా,శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అందజేస్తారని తెలియజేశారు.18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారు దరఖాస్తుకు అర్హులన్నారు.కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత అవసరం అన్నారు.దరఖాస్తు సమయంలో రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు,ఆధార్ కార్డుజిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాలని కోరారు.ఈ కోర్సు కోసం రెండు బ్యాచ్ లు నిర్వహించబడుతున్నాయని చెప్పారు.మొదటి బ్యాచ్ ఫిబ్రవరి 9న,రెండవ బ్యాచ్ ఫిబ్రవరి 18న ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన మహిళలు త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఇతర వివరాలకు 9989610703 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు

## హన్మాన్‌బస్తీలో కరెంటు తక్కువ ఎక్కువ సమస్యకు తక్షణ పరిష్కారం..






**బెల్లంపల్లి,జనవరి24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు హన్మాన్ బస్తీలో కొనసాగుతున్న విద్యుత్ తక్కువఎక్కువ సమస్యకు తక్షణమే పరిష్కారం లభించింది. కరెంటు ఓవర్‌లోడ్ అవుతూ ఇండ్లలోని విద్యుత్ ఉపకరణాలు కాలిపోవడంతో పాటు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను గమనించిన 33వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ఉమాదేవి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ ప్రజల తరఫున స్పందించి,విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతికి స్పందించిన సంబంధిత అధికారి ఏఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హన్మాన్‌బస్తిలో విద్యుత్ లైన్లను పరిశీలించి,ఓవర్‌లోడ్ కారణంగా వోల్టేజ్ మార్పులు జరుగుతున్నట్టు గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో పోలు శ్రీనివాస్,బండి ప్రవీణ్,వొద్నాల అనిల్,చెన్న శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించారు.ప్రజల వినతికి తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు,అలాగే ప్రజల తరఫున చొరవ చూపిన నాయకత్వానికి హన్మాన్‌బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.6.40 లక్షల నిధులతో అభివృద్ధి పనులు..



**ఖమ్మంజనవరి24(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో హనుమాతండాలో సీసీ రోడ్లకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో ప్రతి గ్రామాన్ని ముందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు.ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్,500 గ్యాస్,ఉచిత బస్సు వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన వ్యక్తికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు. హనుమాతండా గ్రామంలో మాజీ సర్పంచ్ ధారావత్ మోహన్ ఆధ్వర్యంలో పుష్పాలు వీరజల్లుతూ, డీజే సౌండ్ లతో గ్రామంలోకి ఆహ్వానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సాంబశివుడు,పిఆర్ఏఈ,ఏఎంసి చైర్మన్ బాగాశీ నీరజా చౌదరి,పసుమర్తి చంద్రరావు,భానోత్ హతిరామ్, భానోత్ శివకుమార్ నాయక్,బానోతు లాల్ సింగ్, లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బానోత్ నందానాయక్,కల్లూరు మండల నాయకులు గ్రామ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఆర్థికంగా నష్టపోయిన గొర్రె కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలి..

## గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



**మందమర్రి,జనవరి24(సూర్యరేఖ)** లారీ ఢీకొన్న ప్రమాదంలో 18 గొర్రెలు మృతి చెందిన ఘటనలో ఆర్థికంగా నష్ట పోయిన గొర్రెల పెంపకం దారులకు భారీ ఆర్థిక నష్టం జరిగిందని,వీరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు. 18 గొర్రెలు మృతి చెంది మరో 10 గొర్రెలు తీవ్ర గాయాలు పాలైన సమాచారం తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ప్రమాదవ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...నార్లపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు అరుకటి మొండి,చిట్టవేన మల్లయ్య, అరుకటి సదిలు తమ గొర్రెలను మేపేందుకు జాతీయ రహదారి దాటిస్తుండగా అతివేగంగా మద్యం మత్తులో మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపు లారీ నడిపి అందుగులపేట ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీ అదుపు తప్పి గొర్రెల మందపై దూసుకు వెళ్లగా ఈ ఘటనలో 26 గొర్రెలు చెల్లా చెదురు కాగా ఈ ప్రమాదంలో 18 గొర్రెలు సంఘటనా స్థలంలో మృతి చెందాయని,మిగిలిన 8గొర్రెలు తీవ్ర గాయాలతో చెల్లాచెదురు గా పడిపోయాయని తెలిపారు. గొర్రెలను మేపేందుకు రహదారి దాటిస్తుండగా మద్యం మత్తులో అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడిపి మద్యం మత్తులో డ్రైవర్ వీరంగం సృష్టించాడని,బాధిత గొర్రెల పెంపకం దారుల కుటుంబాలకు తీవ్ర ఆర్థిక నష్టం చేశాడని, వీటి విలువ లక్షల్లో ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలను పెంచుతూ వాటిని నమ్ముకొని ఉపాధి పొందుతున్న గొర్రెల కాపరులకు ప్రమాదం రూపంలో తీవ్ర నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయే ప్రమాద ముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 3లక్షల మేర నష్టం వాటిల్లిందని,మానవతా దృక్పథంతో ఆలోచించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాధిత గొర్రె కాపరులు మాట్లాడు తూ...గత 20 సంవత్సరా లుగా గొర్రెల కాపరు లుగా జీవనోపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నా మని,ఈ ప్రమాదంలో 18 గొర్రెలు మృతి చెందగా మరో 8 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యి సుమారు 3లక్షల మేర నష్టం వాటిల్లిందని, తమను రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఆదుకొని తగిన న్యాయం చేయాలని బాధితులు బోరున విలపించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి చెగొండ రాజన్న యాదవ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్,ఆర్కటి మొండి,అరుకటి రాజాలు,చిట్టవేణి మల్లయ్య యాదవ్,అరకటి సధియాదవ్,యూత్ నాయకులు సాగర్ యాదవ్,చిట్టవేన కొమురన్న యాదవ్, కేశవైన సత్యనారాయణ యాదవ్, సంధనవేణి మల్లేష్ యాదవ్,లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా భారాసా నాయకుల చేరికలు..






**మంచిర్యాల,జనవరి24(సూర్యరేఖ)** మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరుగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆకర్షితులై భారాసాకు చెందిన సుమారు 200మంది నాయకులు భారాసా పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం జిలా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మంచిర్యాలలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత 75 సంవత్సరాల కాలంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని పాలించిన 7గురు ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధి తాను చేశానని స్పష్టం చేశారు. సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు రెండు నెలల్లో శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 282పాఠశాలల్లో విద్య వ్యవస్థను ఆధునికరిస్తున్నా మని,కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి కోసం150 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించానని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో త్రాగునీ రు, సాగు నీటికి,మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద 600 పడక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, దండేపల్లి, లక్షెట్టిపేట్ మండలాల్లోని మోదెల,ద్వారక, గుడి రేవు,గూడెం గ్రామాలలో రూ.74.40 లక్షలతో 4 మినీ లిఫ్ట్ నిర్మాణ పనులను అతిత్వరలో ప్రారంభిస్తామ న్నారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా మంచిర్యాల నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదన్నారు. రానున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్ లు,ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకురాళ్ళు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయికల్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కు వినతి పత్రం అందజేసిన రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్**



**రాయికల్,జనవరి24(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని,అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని,ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంకు స్థలం కేటాయించాలని కోరుతూ రాయికల్ ప్రెస్ క్లబ్ జెఏసి సభ్యులు కార్యవర్గం, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. రాయికల్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదు. అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో కాలం వెల్లదీస్తున్నారని,తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించాలని మరియు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు చింతకుంట సాయి కుమార్,ప్రధాన కార్య దర్శి సింగిడి శంకరయ్య కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్,ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్,యాచామనేని కిరణ్ బాబు సహా కార్యదర్శి తిరుమల శంకర్,గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్,మాజీ అధ్యక్షులు వాసరి రవి,మాజీ కోశాధికారి మచ్చశేఖర్,సభ్యులు అందె రంజిత్, తీగుల్ల గోపి,గన్నవరం గంగాధర్, ఓరగంటి భీమ్ రాజ్,అనుపురం లింబద్రి,ఎండి. ఇర్ఫాన్,గట్టుపల్లి నరేష్,గంట్యాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అమలులోకి వాహన రిజిస్ట్రేషన్ నూతన విధానం..

**జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ**

**మంచిర్యాల,జనవరి24(సూర్యరేఖ)** ప్రభుత్వ ఆదేశానుసారం వాహన రిజిస్ట్రేషన్ లో నూతన విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మోటార్ సైకిళ్ళు, లైట్ మోటార్ వాహనాల రిజిస్ట్రేషన్ వాహనం కొనుగోలు చేసిన డీలర్ పాయింట్ వద్ద జరిగేలా వాహనదారుల సౌలభ్యం కొరకు సాఫ్ట్ వేర్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై మోటార్ సైకిళ్ళు,లైట్ మోటార్ వాహనాల డీలర్లతో సమావేశం నిర్వహించి నూతన విధానంపై వివరించడంతో పాటు విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

## రాయికల్ శివాజీగొనెరెడ్డికాపు సంఘంకు సహకరించాలి..

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి**




**రాయికల్,జనవరి24(సూర్యరేఖ)** రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ను జగిత్యాల జిల్లా రాయికల్ శివాజీ గోనెరెడ్డికాపు సంఘం మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తప్పనిసరి సంఘం అభివృద్ధికి సాయ సహకారాలు అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజేంగి నందయ్య,మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ చెక్ బుక్ దొరికితే ఇవ్వాలని బాధితుని విజ్ఞప్తి..

**మందమర్రి,జనవరి24(సూర్యరేఖ)** పొరబాటున చేజార్చుకున్న బ్యాంక్ చెక్ బుక్ ఎవరికైనా దొరికితే ఇవ్వాలని చెక్ బుక్ పోగొట్టుకున్న బాధితుడు విజ్ఞప్తి చేశాడు. పట్టణంలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన అడబత్తుల అశోక్, తండ్రి పేరు మల్లయ్య అనే అతను తన వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై శనివారం మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ కు వచ్చి పొరబాటున తన బ్యాంక్ ఖాతా చెక్ బుక్ చేజార్చుకున్నాడు. తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో పాత బస్టాండ్ ప్రాంతంలో చెక్ బుక్ పోయినట్లు బాధితుడు తెలిపాడు. పట్టణంలోని కళ్యాణిఖని స్టేట్ బ్యాంక్ ఖాతాకు సంబంధించిన చెక్ బుక్ అని,అందులో చెక్ నెంబర్ 933946 నుండి మొదలుకొని 934045 వరకు మొత్తం 99 చెక్కులు ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా దొరికితే మానవతా దృక్పథంతో ఇవ్వాలని కోరారు. ఆ చెక్ బుక్ లోని చెక్కులు ఎవరైనా దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. చెక్ బుక్ ఎవరికైన దొరికితే 9502242548 గల నెంబర్ కు చరవాణిలో సమాచారం అందించాలని కోరాడు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ ఎండీ జమీల్



**రాయికల్,జనవరి24(సూర్యరేఖ)** మానవత్వం చాటుకున్న సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా రాయికల్ అడ్డా3 ఆటో డ్రైవర్లు రాయికల్ బస్టాండ్ లో బస్సు పక్కన ఎండీ జమీల్ కి ఫోన్ దొరికింది. పైడిమడుగుకు చెందిన ఆకుల రమేష్ కి తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం అధ్యక్షులు సామళ్ళ ప్రసాద్,క్యాషియర్ జమీల్,ఎండీ ముస్తాక్,మోసిన్,కొక్కుల గంగారెడ్డి, పడకంటి మురళి,అడ్డా 3 ఆటో డ్రైవర్లను అభినందించారు.

## 108 అంబులెన్స్ తనిఖీ చేసిన అధికారులు..



**నిజాంపేట,జనవరి24 (సూర్యరేఖ)** మండల కేంద్రంలోని108 అంబులెన్స్ ను జిల్లా అధికారి రవికుమార్, శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని యాక్సిడెంట్ల వివరాల ను మందులను పరిశీలించి ప్రమాదాల కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నా రు. అంబులెన్స్ అత్యవసర చికిత్సకు సంబంధించి పరికరాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, నవీన్,ఉన్నారు.

# సాహిత్య-సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో అక్షర ప్రవీణ ప్రతిభ పురస్కారం అందుకున్న మౌలాలి

**ఖమ్మం,జనవరి23(సూర్యరేఖ) :** తెలుగు భాషా-సాహిత్య పరిరక్షణ ధ్యేయంగా నిర్వహించిన సాహిత్య-సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో సమాజహిత రచనలతో విశేష గుర్తింపు పొందిన కవి,రచయిత,ఉపాధ్యాయుడు మౌలాలికి "అక్షర ప్రవీణ ప్రతిభ పురస్కారం" ఘనంగా ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్,గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్,శ్రీశ్రీ కలావేదిక సంయుక్త ఆధ్వర్యంలో,162 వ శతాధిక కవి సమ్మేళనంగా జనవరి 21న విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో వైభవోపేతంగా నిర్వహించబడింది. తెలుగు భాషకు,తెలుగు సంస్కృతికి తన కవితల ద్వారా గౌరవం తీసుకొస్తూ,సమాజంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలు విస్తరిస్తున్న మూఢనమ్మకాలు మానవీయ విలువల పతనం వంటి అంశాలపై స్పష్టమైన సామాజిక బాధ్యతతో కవిత్వాన్ని సామాజిక చైతన్య సాధనంగా మలుచుకుంటూ రచనలు చేస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని మౌలాలికి అందజేశారు. ఈ అవార్డును ప్రాచీన కవుల వారసులైన కంచర్ల భక్త రామదాసు వారసులు - శ్రీనివాసరావు,డాక్టర్ ఏనుగు లక్ష్మణకవి వారసులు డాక్టర్ ఏనుగు శివరామప్రసాద్,శ్రీనాథ మహాకవి వారసులు - శ్రీనివాస శర్మ,శ్రీశ్రీ కలావేదిక ఇంటర్నేషనల్ సీఈవో కట్టిమండ ప్రతాప్,శ్రీశ్రీ కలావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం రాజమండ్రి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ కొండ లక్ష్మణరావుల చేతుల మీదుగా ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పెరువంచ పాఠశాల ఉపాధ్యాయులు సహోద్యోగులు క్లాస్మేట్స్ స్టూడెంట్స్ పేరెంట్స్, గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి తదితరులు మౌలాలిని ఘనంగా అభినందించారు. ఈ పురస్కారం తనకు మాత్రమే కాకుండా తెలుగు భాష,తెలుగు సాహిత్యం కళా-సాంస్కృతిక విలువలను కాపాడే ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నానని మౌలాలి ఈ సందర్భంగా తెలిపారు.





# రాయికల్ లో కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా.!

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది..
క్రింది స్థాయి నుంచి వచ్చా..కార్యకర్తల కష్టం తెలుసు
జగిత్యాల పరిణామాలను అధిష్టానవర్గం పరిశీలిస్తుంది..
ఓటమిపాలైన తనకు మద్దతుగా జీవన్ రెడ్డి నిలిచారు..
జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా..
రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల జిల్లా,జనవరి24(సూర్యరేఖ)** కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా..తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని,ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి,జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు,ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని,సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు. చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు. రాయికల్ మాదిగకుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు. జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు.

**కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది..**
**యూనివర్సల్ అభివృద్ధి,వ్యక్తిగత అభివృద్ధి కాదు..**
**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని,కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు. అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు,సిసి రోడ్లకు10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు,ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు,మాదిగకుంట శుద్ధికి 6 కోట్లు,గతంలో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకు రావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100అనుమతి ఇచ్చారని,మనకు కూడా వచ్చిందన్నారు. ఏసిడి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మదిగాకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్ గౌడ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,పట్టణ అధ్యక్షులు నాగరాజు నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, కడకుంట్ల నరేష్ షాకీర్,మున్ను,రాకేష్,కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## నేడు జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం..

**కామారెడ్డి,జనవరి24(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ జనసేన పార్టీ కార్యాలయం ఆదివారం ఉదయం 11గంటలకు ప్రారంభిస్తున్నట్లు 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నర్సాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుండా సంతోష్ నేత, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క మల్లేశం తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని జనసైనికులు వీర మహిళలు,పార్టీ కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.




## రాయికల్ పద్మశాలి యువజన సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**రాయికల్,జనవరి 24(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి యువజన సంఘం క్యాలెండర్ ను మంత్రి వడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, మ్యాకల రమేష్,దాసరి గంగాధర్,సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్,కోశాధికారి ఆడేపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ,సింగని సతీష్,కోశాధికారి బొమ్మకంటి నవీన్,సంయుక్త కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ,గంట్యాల ప్రవీణ్,అష్టమవాడ పెద్దలు,కట్టైకోల భాస్కర్,దాసరి శ్రీను,శ్రీరాముల వెంకటస్వామి,మరియు కార్యవర్గ సభ్యులు,పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎన్ఎస్పీలో సిసి రోడ్ శంకుస్థాపన చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే



**ఖమ్మం,జనవరి24(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకే మీరు ఓటు వేసి గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి పోరాడి నిధులు తెస్తానని మనకు ముగ్గురు మంత్రులు సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే అవకాశం ఇచ్చే విధంగా సర్వేలో నిర్వహిస్తున్నామని సర్వేలో నెగ్గేవారికి మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ లభిస్తుందని మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పులి సాంబశివుడు,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి,పసుమర్తి చంద్రరావు, నోట్ కృష్ణారెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు,సైదా,రాజబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ రేసులో ఉన్న భరోతు వెంకట రామకృష్ణ,మిగిలిన వార్డుల ఆశావాదులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అన్ని కార్మిక సంఘాలు కలిసి ఇచ్చిన సమ్మె పిలుపును విజయవంతం చెయ్యండి..

లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న సమ్మె నోటీసు..



**మందమర్రి,జనవరి 24(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపును విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు)బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి కోరారు. ఈ మేరకు శనివారం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్.రాధాకృష్ణ ను కలిసి సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ...కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికులకు తీవ్ర నష్టం జరగడమే కాకుండా,కార్మిక సంఘం ఏర్పాటు మొదలుకొని చివరకు సమ్మె చేయడానికి సైతం అనేక నిబంధనలను పెట్టుబడి దారులకు అనుగుణంగా తీసుకువచ్చారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం అనేది ఏ విధంగా నిర్ణయిస్తారో తెలియ జేయకుండా ఫ్లోర్ వేజెస్ను పెట్టారని,కార్మికులు దాచుకునే పట్టు పైసలను రికవరీ లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు,రైతు సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణి లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్,దెబ్బటి శ్రీనివాస్,నామని సురేష్, ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి,చైతన్య రెడ్డి,నాగవల్లి శ్రీధర్, దుర్గం రాంబాబు,అజయ్,శరణ్,రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణములో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్







**రాయికల్,జనవరి24(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రూ. 7.20 కోట్లతో అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమిపూజ చేసి మహిళా సంఘాలకు 11 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. అంతకుముందు రాయికల్ మార్కండేయ ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పద్మశాలి సేవా సంఘంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాయికల్ మండల పట్టణ నాయకులు అభివృద్ధి పనులకు విచ్చేసిన మంత్రిగారిని శాలువాతో సత్కరించారు రాయికల్ పట్టణానికి చెందిన 5గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 4.50లక్షల విలువగల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ రాజాగౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, ఆర్డీవో మధుసూదన్,కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవిమెప్మ ఎఓ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, ఆడువాలా జ్యోతి లక్ష్మణ్,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, అచ్యుతరావు,మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,కోల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి, సురేందర్ నాయక్, మండల పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం

**రాజకీయ గురువుకు శాలువాతో పాదాభివందనం చేసిన సీపీఐ నేత**
**సయ్యద్ ఆఫ్సర్‌కు ఘన సన్మానం చేసిన మండల నాయకులు..**
**ఆఫ్సర్ మార్గదర్శకత్వంలో భూ పోరాటాలు కొనసాగిస్తాం..**
**రాజకీయ గురువును గౌరవించడం గర్వంగా ఉంది.. నర్రగిరి**





**రాజేంద్రనగర్,జనవరి23(సూర్యరేఖ)** సీపీఐ పార్టీ పట్ల నిబద్ధత,నాయకుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచేలా సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి తన రాజకీయ గురువు,సీపీఐ సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఆఫ్సర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో పాదాభివందనం చేసి గౌరవం చాటారు. శంషాబాద్ మండలంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ…తన రాజకీయ జీవితానికి మార్గదర్శకుడిగా నిలిచిన సయ్యద్ ఆఫ్సర్‌ను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పార్టీ కోసం,ప్రజల కోసం పోరాడే తత్వాన్ని తనలో నాటిన రాజకీయ గురువు ఆఫ్సార్ సూచనలు,సలహాలతో భవిష్యత్తులో పార్టీకి మరింత అంకితభావంతో పని చేస్తానని ఆయనకు మాట ఇచ్చానన్నారు. శంషాబాద్ మండలంలోని చారినగర్ భూ పోరాటాన్ని విజయవంతంగా నిర్వహించి పేదలకు పట్టాలు ఇప్పించడంలో సయ్యద్ ఆఫ్సర్ పాత్ర చారిత్రాత్మకమని నర్రగిరి గుర్తు చేశారు. ఎన్నో భూ పోరాటాలకు నాయకత్వం వహించి,పేదల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన ఆయన అనుభవం,ఉద్యమ స్ఫూర్తి తనకు ప్రేరణగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో కూడా సయ్యద్ ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో పేదలు,కార్మికుల హక్కుల సాధన కోసం భూ పోరాటాలను మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని నర్రగిరి స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్యమ పంథాలో ముందుకు సాగుతామని తెలిపారు.

## వడ్డీపై వడ్డీ భారం పడకముందే ఆస్తి పన్నులు చెల్లించండి..

**మున్సిపల్ కమిషనర్ రాజలింగు**



**మందమర్రి,జనవరి24(సూర్యరేఖ)** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు,నీటి ఛార్జీలు,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు,వాణిజ్య పన్నులు వెంటనే చెల్లించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన పన్నులు వెంటనే చెల్లించాలని,లేని పక్షంలో తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 100(2)ప్రకారం ప్రతి నెల 2శాతం వడ్డీపై వడ్డీ పడి మీ పై భారం పడుతుందని,కావున పట్టణ ప్రజలు సకాలంలో మీ యొక్క ఆస్తి పన్నులు,నీటి ఛార్జీలు,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు,వాణిజ్య పన్నులు మీ వద్దకు వస్తున్నటువంటి బిల్ కలెక్టర్/వార్డు అధికారులకు చెల్లించాలని,పన్ను చెల్లించని పక్షంలో తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 87 ప్రకారం మీ యొక్కఆస్తులను జప్తు చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ప్రశ్నిస్తే అక్రమ కేసులంటూ బెంబేలెందుకు


**హరీష్ రావు తనపై ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలి..**
**తెలంగాణ బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుబ్బంపల్లీ శామల్ రాజ్**




**రాజేంద్రనగర్,జనవరి24 (సూర్యరేఖ)** ప్రశ్నిస్తే అక్రమ కేసులంటూ హరీష్ రావు బెంబేలెత్తడం ఏంటని తెలంగాణ బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుబ్బంపల్లీ శామల్ రాజ్ అన్నారు. దర్యాప్తు బృందంచే విచారణ ఎదుర్కొంటున్న టి. హరీష్ రావు విషయంలో విచారాన్ని కలిగిస్తుందని వివరించారు. ఇపుడు హరీష్ రావుకు ఏమైందనీ,ఆయన మీద వచ్చిన అభియోగాల మీద విచారణ జరపడం తప్పా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆయన ఏం ప్రశ్నించాడని భూమి లేని పేదలకు భూమి కావాలనా సంపద ఆస్తులలో అసమానతలు వద్దు సమానత్వం కావాలనా ఏమని ప్రశ్నించాడని ఎద్దేవా చేశారు. మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అన్ని అసమానతలు దోపిడీ మీద రాజీలేని పోరాటం చేసి కన్న బిడ్డలను పోగొట్టుకున్నాడని అలాంటి మహనీయుని జయంతి ఉత్సవానికి నాయకత్వం దక్కించుకొని సంవత్సరమంతా పెట్టుబడిదారి వ్యాపార రాజకీయ పార్టీల కండువాలు మెడలో వేసుకొని ఏప్రిల్ 14 వచ్చిందంటే నీలిరంగు కండువా వేసుకొని అంబేద్కర్ కు దండ వేసి జై అంటూ ఆయన ఆశయాలు సాధిస్తామంటూ అరచి రాజకీయ నాయకుల గుర్తింపు పొంది,పేద ప్రజల మీద ఎదిగే ఇలాంటి గొప్పోళ్లకు చెంచాగిరి చేయడం రాజకీయం ప్రయోజనం పొందడానికే తప్ప మరేమీ కాదని మండిపడ్డారు. ఇదా అంబేద్కర్ ఆశయం,వాదమా అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన హరీష్ రావు హైదరాబాద్ కొండాపూర్ లో ఉండడం ఏంటన్నారు.

## తెలంగాణ మూవీ,టీవీ,డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం..

**అందరిని ఆహ్వానించిన అధ్యక్షులు రాజశేఖర్**




**హైదరాబాద్,జనవరి23 (సూర్యరేఖ)** తెలంగాణా మూవి టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమస్యలను పరిష్కరించేలా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. శనివారం తెలంగాణ మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం (సర్వసభ్య సమావేశం)శనివారం మోతినగర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరుకు జరుగుతుందని ఆయన సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు సూచించారు. అందుకు యూనియన్ కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు తమ విధిగా విచ్చేసి యూనియన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా సమావేశంలో పలు అంశాలు చర్చిస్తామని అన్నారు. దీంతో సభ్యులందరూ తప్పనిసరిగా యూనియన్ సభ్యులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షులు రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ నూకరాజులు సూచించారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి..

**ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి23(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో పనిచేస్తామని డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప,వాంబే కాలనీలో ఆయన పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాజీవ్ గృహకల్ప,వాంబే కాలనీలోఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో డ్రైనేజీ లైన్ మంజూరు చేయించడంతోపాటు పూర్తి చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాలనీవాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,నాయకులు ప్రేమ్ గౌడ్,లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ…ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే,నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడినా తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేకు వివరించి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,గట్టయ్య,ధనుంజయ, ఎల్లప్ప, మధుకర్,నారాయణ,నరేష్,రవి,పూర్ణచందర,బాలు,సనావుల్లా,యంజాల శేఖర్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ ల పంపిణీ.



**మందమర్రి,జనవరి 24 (సూర్యరేఖ)** మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీలో ప్రీ-ప్రైమరీ విద్యను పొందే 3నుంచి6 ఏళ్ల పిల్లలకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు చిన్నారులకు బాలురకు చొక్కాతో పాటు నిక్కరు, బాలికలకు ఫ్రాక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకుగాను యూనిఫాం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ బడులు, అంగన్‌వాడీలు ఎంతో అభివృద్ధి చెందాయని,ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు పౌష్టికాహారం మెనూ ప్రకారం అందుతుందని, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెంచాల అమృత రాజలింగు,అంగన్వాడి ఉపాధ్యాయురాలు రజిత గ్రామస్థులు పాల్గొన్నారు.

# అటవీ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు







**అటవీశాఖ భూములను ఎట్టి పరిస్థితులలో కబ్జా కానివ్వం ..**
**శంషాబాద్ డివిజన్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య**

**రాజేంద్రనగర్,జనవరి 24(సూర్యరేఖ)** అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ డివిజన్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య హెచ్చరించారు. శంషాబాద్ డివిజన్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య అన్నారు. శనివారం గగన్ పహాడ్ లోని శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.వీరేశంతో కలసి ఆయన వివరాలు వెల్లడించారు.కొత్వాల్ గూడ సమీపంలో శంషాబాద్ రెవెన్యూ సర్వే నెంబరు 626/2లో అటవీ శాఖకు 176.05 ఎకరాల డోమ్నేయిర్ రిజర్వ్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందన్నారు.అందులో 166ఎకరాల చుట్టు పెన్సింగ్ వేయడం జరిగిందన్నారు.మిగతా 9.5 ఎకరాలను పశు వులను మేపుకోవడానికి అప్పట్లో వదలడం జరిగిందన్నారు.అలా వదిలిన 9.5 ఎకరాలను కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయాలని ప్రయత్నించి వలకలు వేయగా గతంలో కూల్చివేయడం జరిగిందన్నారు.తిరిగి రెండు రోజుల నుంచి ఆ స్థలంలో చదును చేస్తున్నారన్నారు. ఆటవీశాఖ భూములను చదును చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ఏసీపీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.వారిపై అటవీచట్టం కేసులు పెట్టామని తెలిపారు.

**తప్పుడు పత్రాలతో అటవీశాఖ భూములను కాజేయాలని చూస్తున్నారు..**

కొత్వాల్ గూడలోని 9.5 ఎకరాల డొమ్నేయిర్ రిజర్వ్ ఫారెస్ట్ భూములను తప్పుడు పత్రాలతో మహ్మద్ తజముల్ ఉద్దీన్ అలియాస్ మోయినుద్దీన్ ఖాన్, ఇతరులు ప్రయత్నాలు చేస్తున్నారని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య తెలిపారు.ఆ స్థలంలో మహ్మద్ తజముల్ ఉద్దీన్ ఉంటున్నారని శంషాబాద్ తహసీల్దార్ ఒక లేఖ ఇచ్చారని చెబుతున్నారని, తహసీల్దార్ ఇచ్చిన లెటర్ లో తేదీ గానీ,ఆర్సీ నెంబర్ గానీ లేదని గుర్తు చేశారు.కోర్టు నుంచి జడ్జిమెంట్ ఉందని తహసీల్దార్ రాసిన లేఖలో ఉన్న హైకోర్టు 94/1991 సివిల్ సూట్ నెంబర్ 7ఆఫ్ 1958 కూడా ఈ భూమికి సంబందించినది కాదన్నారు.ఈ విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కబ్జాదారులపై,వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.అటవీశాఖ భూములను కాజేయాలనుకోవడం సరికాదన్నారు.

# సిపి ఎదుట 8మంది మావోయిస్టుల లొంగుబాటు







**లొంగిపోయిన వారిలో మిలీషియా,కోరియర్, సాంస్కృతిక విభాగం,లోకల్ కమిటీ సభ్యులు..**
**లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం..**
**రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా**

**మంచిర్యాల,జనవరి24(సూర్యరేఖ)**నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా,కోరియర్,సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు,లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో శనివారం లొంగిపోయారు. లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా12 రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, 5 పల్సర్ బైక్‌లు,1ఎఫ్‌జెడ్ వాహనం1 వెండి కుంకుమ భరిణి,1 వైర్ కట్టర్,1 మాస్క్, 3 మొబైల్ ఫోన్లు ఉన్నాయని ఎసిపి పేర్కొన్నారు.పరారీలో ఉన్న నిందితుల కోసం తదుపరి దర్యాప్తు చేస్తామన్నారు.మీడియా సమావేశంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించిన కాంగ్రెస్




**హైదరాబాద్ :** కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌రేగా)ను నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలపై నిరసనగా, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) శనివారం మూడు రోజుల పాటు సాగే 'ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించింది.ఈ యాత్ర చార్మినార్ నుంచి పురానాపుల్ వరకు సాగగా, అదే రోజున యాకుత్‌పురాలోని సింగరేణి కాలనీ నుంచి సంతోష్‌నగర్ ఎక్స్‌రోడ్స్ వరకు మరో దశలో పాదయాత్ర నిర్వహించారు.ఈ ప్రచారం, ఉపాధి హక్కును కాపాడేందుకు మరియు ఎంజీఎన్‌రేగా యొక్క మూల ఆత్మను దెబ్బతీసే మార్పులను ప్రతిఘటించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షుడు మరియు మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు పాల్గొని, స్థానిక ఉద్యమానికి బలమైన మద్దతు తెలిపారు.హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రను వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు? రాజేష్ కుమార్ పులిపాటి (బహదూర్‌పురా), బి. నాగేశ్ (చంద్రాయణగుట్ట), మొహమ్మద్ ముజీబుల్లా షరీఫ్ (చార్మినార్), షేక్ అక్బర్ (మలక్‌పేట్), మరియు కె. రవి రాజ్ (యాకుత్‌పురా)?సక్రియంగా సమన్వయం చేస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ ర్యాలీ నగరంలోని చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, చంద్రాయణగుట్ట, మలక్‌పేట్ అనే ఐదు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగి, జనవరి 26న ముగుస్తుంది.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమంతరావు మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం ఎంజీఎన్‌రేగా ఆత్మను నాశనం చేయాలని చూస్తోంది. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధిని డిమాండ్ చేసే చట్టబద్ధ హక్కును కేంద్రం నియంత్రించే ఉపకారంగా మార్చుతోంది. ఇది ప్రజాస్వామ్యంలో అంగీకరించలేం" అని అన్నారు.ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ కొత్త విధానంలో వేతన భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "మునుపు కుటుంబాలు కనీస వేతనాలపై ఆధారపడుతూ ఏడాది పొడవునా పని కోరగలిగేవి. ఇప్పుడు యాదృచ్ఛిక వేతన నిర్ణయాలు, పంటకాలంలో పనిలేకపోవడంతో గ్రామీణ కార్మికులు తక్కువ జీతాలున్న, అస్థిరమైన ఉద్యోగాల్లోకి నెట్టబడుతున్నారు" అని అన్నారు.హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా గడ్డిపాత స్థాయి పాలనపై ప్రభావాన్ని హెచ్చరించారు. "గ్రామ పంచాయతీల ద్వారా వికేంద్రీకృతంగా అమలైనదే ఎంజీఎన్‌రేగా బలం. నేడు ఆ అధికారాలు తీసేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. స్థానిక కార్మికులను హక్కులు, ప్రతినిధిత్వం లేని చౌక కూలీలుగా మార్చుతున్నారు" అని తెలిపారు.అతను ఇంకా మాట్లాడుతూ, "వేతన వ్యయాల్లో 40 శాతం భారం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపడం అమలును నిరుత్సాహపరుస్తుంది. ఇది పేదలపై, ముఖ్యంగా ఎంజీఎన్‌రేగా మీద ఆధారపడే మహిళలు మరియు ఎస్సీ/ఎస్టీ కుటుంబాలపై నేరుగా చేసిన దాడి" అని అన్నారు.గ్రామీణ భారతానికి 'జీవనాధారం'గా ఎంజీఎన్‌రేగా ను పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు, పథకం మద్దతుగా తీర్మానం కూడా చేశారు. గత రెండు దశాబ్దాల్లో ఈ పథకం ద్వారా 180 కోట్లకు పైగా మానవ-రోజుల ఉపాధి, దాదాపు 10 కోట్ల ప్రజా ఆస్తులు సృష్టించబడ్డాయని, స్థానిక ప్రణాళికల ద్వారా గ్రామ పంచాయతీలను శక్తివంతం చేసిందని వారు తెలిపారు. "కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎంజీఎన్‌రేగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభంగా నిలిచింది. ఇప్పుడు అది ముప్పులో ఉంది; మనం చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర హైదరాబాద్ దశలో పార్టీ కేడర్లు, కార్యకర్తలు, పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లకార్డులు, నినాదాలు, ప్రసంగాల ద్వారా ఎంజీఎన్‌రేగా అసలు నిర్మాణాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కేంద్రీకరణ మరియు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హెచ్చరించారు.ఈ నిరసనలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోట్ల శ్రీనివాస్, మాజీ పీసీసీ కార్యదర్శి భీమ్ అర్జున్ రెడ్డి, కె. రవిరాజ్, మామిడి కృష్ణ కుమార్, అల్లం భాస్కర్, మల్లికార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మొహమ్మద్ ముస్తఫా, సయ్యద్ దిలావర్ హుస్సేన్, అరుణ్ ఠాకూర్, శంకర్ నాయక్, శ్రీనివాస్ వాల్మీకి, రంగ శ్రీకాంత్ గౌడ్, అలేవాలు, ఇందివేలు మరియు శేష యాదవ్ తదితరులు కూడా పాల్గొన్నారు.


## 18 దొంగతనం కేసులు..రూ. 50 లక్షల సొత్తు స్వాధీనం

**ఏసిపి శంకర్ రెడ్డి వెల్లడి**



**మేడ్చల్,జనవరి24(సూర్యరేఖ)** సైబరాబాద్ పరిధిలో 18దొంగతనం కేసులలో రూ. 50 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి తెలిపారు.మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసీపి శంకర్ రెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు,దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు,పేట్-బషీరాబాద్ పరిధిలో 1కేసు నమోదు అయిందని ఏసీపి తెలిపారు.ఇందులో నిందితులు నలుగురు ఉండగా ఇద్దరు అరెస్టు చేశామని,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని,ఇందులో 12 రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు,5 పల్సర్ బైక్‌లు,1ఎఫ్‌జెడ్ వాహనం1 వెండి కుంకుమ భరిణి,1 వైర్ కట్టర్,1 మాస్క్,3 మొబైల్ ఫోన్లు ఉన్నాయని ఎసిపి పేర్కొన్నారు.పరారీలో ఉన్న నిందితుల కోసం తదుపరి దర్యాప్తు చేస్తామన్నారు.మీడియా సమావేశంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ బీజేపీ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కన్నుమూత..



**హైదరాబాద్,జనవరి24(సూర్యరేఖ)** తెలంగాణ బీజేపీలో తీవ్ర విషాదం నెలకొంది.ఆ పార్టీ సీనియర్ నేత,చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన నానక్ రాంగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆరోగ్య విషమించడంతో శనివారం (జనవరి24) తుది శ్వాస విడిచారు.వంగ మధుసూదన్ రెడ్డి మృతికి పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.కార్యకర్తలు, అభిమానుల సందర్శనార్థం భౌతికాయాలోని హైదరాబాద్ లోని ఆయన నివాసానికి తరలించారు.

## షిరిడీ సాయిబాబాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాంచందర్ రావు

**అనుచిత వ్యాఖ్యలు చేసిన వాఎరు షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలి**
**సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలి**



**హైదరాబాద్ :** ఇటీవల గత కొంతకాలం గా కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మరియు శ్రీ సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని శిరిడీ సాయి భక్త సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గౌరవనీయులు ఎన్ రాంచందర్ రావు దృష్టికి తీసుక వచ్చారు. వాటిని పరిశీలించిన పిమ్మట అధ్యక్షులు అత్యంత ఆశ్చర్యానికి గురి అయినారు. త మంది షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు . ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకం అని వారు స్పష్టం చేశారు. బిజెపి పార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదు అన్నారు.కొంత మంది చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతమైన వ్యాఖ్యలుగా బిజెపి పార్టీ భావిస్తుంది అని కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానో భావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ సూచన చేస్తూ సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయ పరిచే ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వరు అని శ్రీ ఎన్ రా?ంచందర్ రావు గారు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా శ్రీ సాయిబాబా భక్తులందరి తరపున తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ రాంచందర్ రావు కి కృతజ్ఞతలు మరియు అభినందనలు షిరిడి సాయి భక్త సమాజాలు తెలిపాయి. ఈ సందర్భంగా అధ్యక్షుల వారికి శ్రీ సాయిబాబా ప్రసాదాన్ని అందచేసి శాలువతో సత్కరించారు.

## సింగరేణి టెండర్లపై విచారణ

**హైదరాబాద్ :** తెలంగాణకు ఆత్మగా భావించే సింగరేణి ప్రతిష్టను దెబ్బ తీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్న వివాదంతోపాటు 12 ఏళ్లలో జరిగిన పరిణామాలపై కూడా విచారణకు తాము సిద్ధమని అన్నారు.ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని కోల్పోయేలా ప్రవర్తించ వద్దని ఆయన సూచించారు. సృజన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆ వ్యక్తి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కుటుంబానికి దగ్గరి బంధువు అని చెప్పారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో చాలా అంశాలను మల్లు భట్టి విక్రమార్క వివరించారు. సింగరేణి టెండర్ల ప్రక్రియలో సైట్ విజిట్ అనే అంశంపై ఎక్కువ వివాదం చేస్తున్నారని కేంద్రం కూడా చాలా టెండర్లకు ఈ నిబంధన అమలు చేస్తోందని భట్టివిక్రమార్క గుర్తు చేశారు.

# ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

**రూ. 3.40కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**బెల్లంపల్లిశాసనసభ్యులు గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,జనవరి24(సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన రూ. 3.40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని 20,21,22,23 వార్డులకు సంబంధించిన బూడిది గడ్డ బస్తీవ్యవసాయ మార్కెట్ సమీపంలో రూ.50లక్షలతో చేపట్టనున్న రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 29, 30,31,32 వార్డులకు చెందిన హనుమాన్ బస్తీ బాబుక్యాంపు,హనుమాన్ గుడి సమీపంలో రూ. 45లక్షలతో చేపట్టనున్న రోడ్డు డ్రైనేజీ పనులకు ప్రారంభోత్సవం చేశారు. 28,33,34వార్డులకు సంబంధించిన హనుమాన్ బస్తీ గ్రంథాలయం సమీపంలో రూ.40లక్షలతో రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. వీటితోపాటు 3,17,18 వార్డులకు సంబంధించి రూ.1.85 కోట్లతో చేపట్టనున్న రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా,15,16వార్డులకు చెంది



న టేకుల బస్సురామాలయం గుడి సమీపం లో రూ. 20లక్షలతో రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ. బెల్లంపల్లి పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం..ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదన్నారు ప్రతి వార్డులో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించి పట్టణాన్ని పరిశుభ్రంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్ని వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళు_న్నామన్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం



జరిగిందన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి నాణ్యమైన పనులు చేపడతాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్ పోలు శ్రీనివాస్,బండి రాము, తోట మధు, మేకల శీను,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు అడుగులు వేయాలి

**బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన**
**మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి**

**రామంతపూర్,జనవరి24(సూర్యరేఖ)** యువత క్రీడల వైపు అడుగులు వేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.రామంతాపూర్ చిన్న చెరువు మైదానంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. యువత క్రీడల వైపు ఆకర్షితులై శారీరకంగా,



మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు.యువత అన్ని రంగాల్లో ముందుండాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో



పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా పరిష్కారాలు అమలు చేయండి..

**నెమలి అనిల్ కుమార్**





**ఉప్పల్,జనవరి24(సూర్యరేఖ)** మల్లాపూర్ వార్డు కార్యాలయంలో నాచారం సర్కిల్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్,డిప్యూటీ ఇంజనీర్ మహేశ్వరి,లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కలిసి మల్లాపూర్ డివిజన్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, నూతన డివిజన్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా పరిష్కారాలు అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి పనులు సమయపాలనతో పూర్తి చేయాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నెమలి అనిల్ సూచించారు.ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దంతూరి రాజుగౌడ్,బాల్రాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, కప్పర సాయి,దాసరి సాయి,కాప్రా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ రాజేష్

**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ శ్రీతిరుమల స్వామి ఆలయంలో శనివారం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో భక్తులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మూడు రోజులు పాటు జరిగే తిరుమలస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.అలాగే ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని,జాతరకు వచ్చే భక్తులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో జాతర



బ్రహ్మోత్సవాలను జరుపుకోవాలని పోలీస్ శాఖ మరియు ఆలయ కమిటీ నిర్వాహకులకు భక్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామిరెడ్డి,డైరెక్టర్ బజార్,రమేష్ ఎల్లాగౌడ్, ఆలయ పురోహితులు వెంకటరామ్మోహన్ శర్మ, శ్యామ్,హెడ్ కానిస్టేబుల్ పరశురాములుగౌడ్, కానిస్టేబుల్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం గ్రేవ్యార్డ్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ వినతి**

**ఉప్పల్,జనవరి24(సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ముస్లిం గ్రేవ్యార్డ్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్) కోరారు.ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో షాబ్-ఇ-బరాత్ జాగారం నిర్వహించే సందర్భంగా,ఉప్పల్ గ్రేవ్యార్డ్లో తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు,లను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి,ఉప్పల్ స్మశాన వాటికలో రాత్రి వేళల్లో తాత్కాలిక విద్యుత్ దీపాలు,ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని



వినతిపత్రం అందజేశారు.దీనిపై పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,అవసరమైన మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులు పరమేశ్వర్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొహసిన్,అన్వార్, ఫేసి,నూర్, ఇబ్రహీం,ఆసిఫ్,వాహీద్ తదితర బీరప్పగడ్డ ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,జనవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన కాసా లక్ష్మిఅనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్, తెలియజేయగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,వార్డు మెంబర్ కుర్మామహి,స్వామి,ఆంజనేయులు,రాజు, నాయకులు భాస్కర్ గౌడ్,ఎల్లాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో రాజిరెడ్డి..



**నిజాంపేట,జనవరి24 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను శనివారం ఎంపీడీవో రాజిరెడ్డి పరిశీలించారు.లబ్ధిదారులు త్వరత గతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.ఇండ్ల నిర్మాణం చేస్తున్నటువంటి లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని.ఇల్లు లేని నిరుపేదలకు రెండో విడతలో ఇల్లు కట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్,ఉపసర్పంచ్ దేవరాజు,కార్యదర్శి మమత,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ శ్రీతిరుమల స్వామి జాతరకు ఆహ్వానం..



**నిజాంపేట,జనవరి24 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని బీజేపీపార్టీ అభ్యర్థి, నిజాంపేట మండల మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్,కు చల్మెడ గ్రామ బీజేపీ కార్యకర్తలు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్,మండల ప్రధాన కార్యదర్శులు మహంకాళి నరేష్,దొంతర బోయిన శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు సందీప్ గౌడ్,మధు,మహేష్,రమేష్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్మి రమేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్



**ఉప్పల్,జనవరి24(సూర్యరేఖ)** ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్మి రమేష్ అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి ఆయన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మండల రాధాకృష్ణ,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి వారికి నివాళులర్పించడం జరిగింది.పాలకుర్మి రమేష్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బజారు జగన్నాథ్ గౌడ్,ఆకుల మహేందర్,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# జనాలతో నాకేం సంబంధం?

అక్కినేని నాగచైతన్య ను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమైన శోభిత ధూళిపాళ్ల మళ్లీ వార్తల్లో నిలిచింది. పెళ్లి తర్వాత ఆమె నటించిన తొలి చిత్రం 'చీకటిలో' జనవరి 23 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. సురేష్ బాబు నిర్మాణంలో, శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈక్రమంలో.. తాజాగా, శోభిత ప్రమోషన్స్‌లో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన వ్యక్తిగత అభిప్రాయాలను, వృత్తిపరమైన నిర్ణయాలను పంచుకున్నారు.'పెళ్లైన తర్వాత వస్తున్న మొదటి సినిమా కదా.. జనాలు మిమ్మల్ని ఎలా రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారు?' అని యాంకర్ ప్రశ్నించగా, శోభిత చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చింది. "జనాలు ఏమనుకుంటారో అని ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే, నాకంటూ ఒక వ్యక్తిత్వం ఉండదు. వైజాగ్‌లో చదువుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు నాకు నచ్చిన పనులే చేస్తున్నాను. సినిమాల్లోకి వచ్చిన తర్వాత కూడా నా మనసుకి నచ్చిన పాత్రలనే ఎంచుకుంటున్నాను. నేను నమ్మిన ప్రాజెక్ట్‌ను ఎప్పుడూ నిజాయితీగా చేస్తాను. నేను చేసే పని వల్ల జనాలు మెచ్చుకుంటారా లేదా నొచ్చుకుంటారా అని నేను ఎప్పుడూ ఆలోచించను. ఒక నటిగా నాకు నచ్చిన పాత్రకు న్యాయం చేయడమే నా బాధ్యత" అని శోభిత చెప్పింది. సమాజం లేదా ప్రేక్షకుల అభిప్రాయాల కోసం తన నిర్ణయాలను మార్చుకోనని ఆమె చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి.



# బాలయ్య- గోపీచంద్ కాంబినేషన్‌లో మరో సినిమా

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. 'వీరసింహా రెడ్డి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలయ్య – గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. మొదట ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో కూడిన పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. కానీ, బడ్జెట్ పరిమితులు దృష్ట్యా ఈ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ మలినేని సిద్ధం చేశారు. ఇప్పుడు మారిన పరిస్థితుల దృష్ట్యా ఒక పవర్‌ఫుల్ సోషల్ కథతో రాబోతున్నదని తెలుస్తోంది. ఎవరి ఊహకూ అందని రీతిలో ఈ కథ ఉంటుందని సమాచారం. ఇటీవలే ఈ కొత్త స్టోరీ లైన్‌ను బాలయ్యకు చెప్పగా దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సినిమా సెట్స్‌పైకి వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ హై–వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారట. కథ మారిన నేపథ్యంలో, గతంలో అనుకున్న నయనతారే హీరోయిన్‌గా కొనసాగుతారా లేదా కొత్త కథకు తగ్గట్టుగా మరో హీరోయిన్‌ను తీసుకుంటారా అనే విషయంపై త్వరలోనే స్పష్టత రానుంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంపై నందమూరి అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మార్క్ డైలాగులు, గోపీచంద్ మలినేని టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయమని అభిమానులు అంచనా వేస్తున్నారు.

# ఎట్టకేలకు ఓటీటీలోకి 'ఛాంపియన్'




టాలీవుడ్ సీనియర్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక, 'పెళ్లి సందడి' వంటి హిట్ తర్వాత నటించిన లేటెస్ట్ మూవీ 'ఛాంపియన్'. పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం, గతేడాది డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలో విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, రోషన్ నటనకు సినిమాలోని ఎమోషన్స్‌కు మంచి మార్కులే పడ్డాయి. ఇప్పుడు నెల రోజుల తర్వాత ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా, ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడిస్తూ.. ఓ పోస్ట్ పెట్టారు. జనవరి 29 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి అందుబాటులోకి రానుంది. అయితే హిందీ వెర్షన్ మాత్రం కొంచెం ఆలస్యంగా స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా..ఈ సినిమాలో రోషన్ సరసన అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా.. అర్చన, నరేష్, కోవై సరళ, వెన్నెల కిశోర్ వంటివారు కీలక పాత్రలు పోషించారు. స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక బ్యానర్లు ఈ సినిమాను నిర్మించాయి. ఒక యంగ్ బాక్సర్ తన లక్ష్యం కోసం చేసే పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించిన ఈ చిత్రాన్ని థియేటర్లో మిస్ అయిన వారు, ఇప్పుడు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయవచ్చు.



# ప్రతి విరామానికి ఓ అర్థం

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ఎమోషనల్ డ్రామా నేపథ్యంతో రూపొందిన చిత్రం 'లాక్‌డౌన్'. ఏఆర్ జీవా దర్శకత్వం వహించారు. గతేడాది విడుదల కావాల్సిన ఈ సినిమాని తమిళనాడులోని పలు ప్రాంతాల్లో సంభవించిన తుపానుతో పాటు పలు కారణాలతో విడుదలను వాయిదా వేసింది నిర్మాణసంస్థ. ఎట్టకేలకు ఈ సినిమా కొత్త విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ సినిమా ఈ నెల 30 థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సామాజిక మాధ్యమాలలో 'ప్రతి విరామానికి ఓ అర్థం ఉంటుంది' అంటూ ఓ పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది. నాయికా ప్రాధాన్యంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ అనిత అనే పాత్రలో కనిపించనుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఎదురైన సమస్యలతో సతమతమవుతున్న ఓ యువతిగా ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌తో వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని రూపొందించినట్లు స్పష్టంచేసింది చిత్రబృందం.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,